ChimataMusic.com

# సిరిమల్లె నీవే.. విరిజల్లు కావే..

**చిత్రం: పంతులమ్మ (1977)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

సిరిమల్లె నీవే.. విరిజల్లు కావే..

వరదల్లె రావే.. వలపంటి నీవే..

ఎన్నెల్లు తేవే.. ఎద మీటి పోవే!!

సిరిమల్లె నీవే.. విరిజల్లు కావే..

**చరణం 1:**

ఎలదేటి పాట.. చెలరేగె నాలో..

చెలరేగి పోవే మధుమాసమల్లే..

ఎల మావితోటా పలికింది నాలో..

పలికించుకోవే మది కోయిలల్లే..

నీ పలుకు నాదే.. నా బ్రతుకు నీదే!!

తొలిపూత నవ్వే.. వనదేవతల్లే..

పున్నాగ పూలే.. సన్నాయి పాడే..

ఎన్నెల్లు తేవే.. ఎద మీటి పోవే!!

సిరిమల్లె నీవే.. విరిజల్లు కావే..

**<u>చరణం 2:</u>**

**ఆ ఆ ఆ ఆ అ ఆ.. ఆ ఆ ఆ.. ఆ ఆ**

మరుమల్లె తోట.. మారాకు వేసే..
మారాకు వేసే నీ రాక తోనే!!
నీ పలుకు పాటై..బ్రతుకైన వేళా..
బ్రతికించుకోవే.. నీ పదము గానే!!

నా పదము నీవే.. నా బ్రతుకు నీదే..

అనురాగమల్లే సుమగీతమల్లే..
నన్నల్లుకోవే.. నా ఇల్లు నీవే..
ఎన్నెల్లు తేవే.. ఎద మీటి పోవే!!

సిరిమల్లె నీవే.. విరిజల్లు కావే..
హాహా హాహా హాహా.. లలాలలాల..